ప్రత్యక్ష

# సాక్షి

తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267

విలేకరులు కావలెను

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546

సంపుటి : 15 సంచిక : 300 శుక్రవారం 19-06-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-




## గాంధీ భవన్‌లో కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్ష..

### ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్న బీజేపీపై ధ్వజం..

### పాల్గొన్న హనుమకొండ డిసిసి అధ్యక్షులు..ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

సాయి.. హైదరాబాద్ ప్రత్యేక ప్రతినిధి

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ సంస్థలను అడ్డు పెట్టుకొని విపక్షాల గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తోందని గురువారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్ వేదికగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన "సత్యాగ్రహ దీక్ష" లో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇనగాల మాట్లాడుతూ, దేశంలో ఉచిత మరియు పారదర్శక ఎన్నికలు నిర్వహిం చాలన్నదే కాంగ్రెస్ డిమాండ్ అని స్పష్టం చేశారు. (ఓట్ల దొంగతనం ం సీట్ల దొంగతనం = బీజేపీ అధికార దొంగతనం) అంటూ సాగుతు న్న కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పోకడలను ప్రజలు గమనిస్తు న్నారని హెచ్చరించారు. మీనాక్షీ నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణపై నిరసన.. ఈ దీక్షలో ఇనగాల వెంకట్రామ్ రెడ్డి ప్రధానంగా తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షీ నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ అంశాన్ని ప్రస్తావించారు.

మధ్యప్రదేశ్ నుండి కాంగ్రెస్ పార్టీ తరఫున రాజ్యసభ అభ్యర్థిగా బరిలోకి దిగిన మీనాక్షీ నటరాజన్ నామినే షన్‌ను, చిన్న సాంకేతిక కారణాలు చూపిస్తూ అత్యంత కుట్రపూరితంగా రిటర్నింగ్ అధికారి తిరస్కరించడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇది ముమ్మాటికీ ప్రజాస్వామ్యా నికి విఘాతం కలిగించడమే నని మండి పడ్డారు.కేవలం ఒక అఫిడవి ట్‌లో పాత నోటీసుల సాంకేతిక వివరాలను సాకుగా చూపి, ఎలాంటి బలమైన నేరపూరిత ఆధారాలు లేకపోయినా కాంగ్రెస్ సీటును దూరం చేయడమే లక్ష్యంగా బీజేపీ ఈ కుట్రకు పాల్పడిందని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వాన్ని అన్యాయంగా తొలగించి, బీజేపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యేలా చూసుకోవడం ప్రజాస్వామ్య బద్ధం కాదని దుయ్యబట్టారు.ఎన్నికల వ్యవస్థలపై దాడి రాజ్యాంగ బద్ధమైన ఎన్నికల కమిషన్ స్వతంత్రంగా వ్యవహరించ కుండా, అధికార పార్టీ కనుసన్నల్లో పనిచేస్తోంద ని ఈ దీక్షా వేదికపై ఆందోళన వ్యక్తమైంది. గాంధీజీ ఆశయాల సాక్షిగా, శాంతియు త మార్గంలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ సత్యాగ్రహం ద్వారా పౌరుల గళాన్ని వినిపిస్తున్నాయని ఇనగాల వెంకట్రామ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఉ న్న పలువురు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డీసీసీ అధ్యక్షులు మరియు ముఖ్య కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేశారు.

## 200 జిల్లాల్లో నీటి కటకట..

(న్యూఢిల్లీ)

మొన్నటికి మొన్న దేశవ్యాప్తంగా నైరుతి రుతుపవనాలు విస్తరించాయని.. అక్కడక్కడ వర్షాలు కురుస్తున్నాయని.. ఎల్ నీనో ప్రభావం అంతగా ఉండదని మీడియాలో వార్తలు వచ్చాయి.. కానీ ఈ మురిపం రెండు మూడు రోజులకే పరిమితమైంది. ఎందుకంటే రుతుపవనాల విస్తరణకు అనుకూలమైన వాతావరణం లేకపోవడంతో దేశవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల మినహా మిగతా అన్నిచోట్ల ఎండలు దంచి కొడుతున్నాయి. వర్షపాతం ఏకంగా 36% లోటుకు చేరుకుంది. జూన్ నెలలో వర్షపాతం 36% లోటు పెద్ద ఇబ్బంది కాకపోయినప్పటికీ.. రుతుపవనాల విస్తరణకు ఏమాత్రం అనుకూల వాతావరణ లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. దేశవ్యాప్తంగా వర్షపాతం లోటు ఏకంగా 35 శాతానికి చేరుకుంది. మహారాష్ట్ర.. కొంకన్ తీరంలో ఇంతవరకు నైరుతీ రుతుపవనాలు విస్తరించలేదు. ఈ ప్రాంతంలో అనుకూలమైన వాతావరణం ఏర్పడి వర్షాలు కురిస్తేనే గోదావరి నదికి వరద వస్తుంది..

రెండు తెలుగు రాష్ట్రాలకు ఆ వరదే జీవనాధారం. పొడి వాతావరణం వల్ల కొన్ని రోజులుగా ఉత్తర దిశగా రుతుపవనాల విస్తరణ పూర్తిగా ఆగిపోయింది.. భారత వాతావరణ శాఖ గణాంకాల ప్రకారం ఈ ఏడాది ఈ సమయానికి వాయవ్య భారతదేశం మాత్రమే సాధారణ వర్షపాతం కంటే ఒక ఐదు శాతం ఎక్కువగా పొందింది. తూర్పు, ఈశాన్యం, మధ్య భారతదేశం, దక్షిణ దీపకల్పంలో లోటు వర్షపాతం కొనసాగుతోంది. ఈశాన్య భారతదేశంలో 43%.. మధ్య భారత దేశంలో 63%.. దక్షిణ ద్వీపకల్పంలో 14 శాతం లోటు వర్షపాతం కొనసాగుతోంది. 2000 నుంచి ఎల్ నీనో సంవత్సరాలను ఒకసారి పరిశీలిస్తే.. జూన్ వర్షపాత వ్యత్యాసాల విశ్లేషణలో 2015 జూన్ నెల నిలిచింది. ఆ సంవత్సరం జూన్ నెలలో సాధారణ కంటే ఎక్కువ వర్షపాతం 14% అధికంగా నమోదయింది.

2002 జూన్.. 2024 జూన్ నెలలో వర్షపాతం సాధారణ స్థాయిగా నమోదయింది.. అనంతరం జూలై నుంచి మిగతా నెలలో వర్షపాతం తక్కువగా నమోదయింది. 2009లో జూన్ నెలలో సాధారణం కంటే 47% తక్కువగా వర్షపాతం నమోదయింది. 2014లో సాధారణం కంటే 44 శాతం తక్కువగా వర్షపాతం నమోదయింది. 2023లో సాధారణం కంటే ఎనిమిది శాతం తక్కువ



వర్షపాతం నమోదయింది. మధ్య, తూర్పు పసిఫిక్ మహాసముద్రం కాలానుగుణంగా వేడిగా మారడం వల్ల అది భారత దేశంలో రుతు పవనాల గమనాన్ని పూర్తిగా మార్చేస్తోంది. ఎల్ నీనో సాధారణంగా రుతుపవనాల ప్రారంభం.. రుతుపవనాల ముగింపు పై తీవ్రమైన ప్రభావం చూపిస్తోందని.. అందువల్లే ఈ స్థాయిలో వర్షపాతం తక్కువగా నమోదు అవుతుందని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది కాస్త ఆలస్యంగా జూన్ 4న కేరళలో వృత్తిపవనాలు ప్రవేశించాయి..

అయితే అప్పటికే పశ్చిమ తీరం వెంబడి రుతుపవనాల పురోగతి వేగాన్ని కోల్పోయింది. వాతావరణంలో మార్పుల ఆధారంగా రుతుపవనాలు విడతలవారీగా కదులుతూ ఉంటాయి. ముంబై శివారు ప్రాంతానికి చేరుకున్న మొదటి విడత రుతుపవనాలు స్థిరంగా నిలబడలేకపోయాయి. దీనికి బదులుగా ముంబై నగరానికి ఉత్తరాన ప్రతికూల వాతావరణం వల్ల రుతుపవనాలు స్తంభించిపోయాయి.. ఒకవేళ వర్షాలు కురవాలి అంటే కచ్చితంగా బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడాలి..

అప్పుడుగాని ఎల్ నీనో ప్రభావం తగ్గుతుంది. ఇప్పటి అంచనాల ప్రకారం దేశంలో దాదాపు 20 జిల్లాలు డేంజర్ జోన్ లో ఉన్నాయి. ఇక్కడ ఎప్పటికప్పుడు సమీక్షలు జరపాలని.. తక్కువ నీటి అవసరం ఉన్న పంటలు మాత్రమే రైతులు వేసేలా అవగాహన కల్పించాలని కేంద్రం సూచించింది.. ఒకవేళ కరువు వల్ల పంటలు పండకపోతే రిటైల్ ద్రవ్యోల్బణం పెరిగే ప్రమాదం ఉంది. ఇప్పటికే చైనా ఎరువుల తయారీకి సంబంధించిన ముడి పదార్థాలపై ఆంక్షలు విధించింది. దీంతో దేశీయంగా యూరియా ఉత్పత్తి వ్యయం కూడా పెరిగే ప్రమాదం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

## ప్రకృతి సమతుల్యంగా ఉంటేనే మనుగడ సాధ్యం..

### మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపురం ఎమ్మెల్యే కడియం



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

పర్యావరణాన్ని రక్షించాలన్న, వాతావరణం సమతుల్యంగా ఉండాలన్న మొక్కల పెంపకం ఒకటే మార్గం అని కావున ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యతను కుడా తీసుకోవాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ మండలం నమిలిగొండ గ్రామ పరిధిలోని కస్తూరిభా గాంధీ పాఠశాలలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ ప్రారంభ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు, అధికారులు, విద్యార్థులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం వనమహో త్సవం కార్యక్రమంలో మొక్కుబడిగా మొక్కలు నాటకుండా నాటిన మొక్కలను పరిరక్షించి వాటిని వృక్షాలుగా చేసే బాధ్యత కూడా తీసుకోవాలని సూచించారు. గత 10ఏళ్లుగా ఈ కార్యక్రమం ద్వారా నాటిన మొక్కలలో 50శాతం మొక్కలు కూడా కాపాడలేక పోయమని అన్నారు. ఈ రోజు పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలన్నింటిని కాపాడాలని ఉపాధ్యాయులకు, విద్యార్థు లకు సూచించారు. అలాగే వన మహోత్సవం సందర్భంగా నాటిన మొక్కలను కాపాడే విధంగా అటవీ శాఖ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ప్రకృతితోనే మానవ మనుగడ ముడిపడి ఉందని ప్రకృతిని మనం కాపాడితే ప్రకృతి మనల్ని కాపాడుతుందని వెల్లడించారు.

అడవులు తగ్గిపోవడం వల్ల వాతావర ణంలో మార్పులు ఏర్పడి ప్రకృతి వైరీత్యాలు ఏర్పడుతాయాన్ని పేర్కొన్నారు. అలాగే వన్య ప్రాణులు పంట పొలాలు నాశనం చేయడం, జనావాసాలోకి రావడం జరుగుతున్నాయని తెలిపారు. వన్య ప్రాణులు జనావాసాల లోకి రాకుండా బ్లాక్ ఫారెస్ట్ జోన్ లు ఏర్పాటు చేసి పండ్ల మొక్కలు నాటలని సూచించారు. కావున ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా మొక్కలు నాటలని పిలుపునిచ్చారు. స్టేషన్ ఘనపూర్ కస్తూరిభా గాంధీ పాఠశాలకు ఇప్పటికే కోటి 45లక్షలు చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకే నిధులు కేటాయించినట్లు తెలిపారు. వారం రోజులలో ఆర్.వో వాటర్ ప్లాంట్, హైమాస్ లైట్లు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. వారంలో ఒకేసారి వాటర్ ప్రారంభోత్సవం, అభివృద్ధి కోటి 45 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తానని వెల్లడించారు. విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిని స్వంత బిడ్డలుగా చూసుకో వాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం 100శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోమల, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, ఆర్డీవో, డిఆర్డీవో, జిల్లా అటవీ శాఖ అధికారి, తహసీల్దార్, ఎంపిడివో, ఎంఈవో, కస్తూరిభా గాంధీ పాఠశాల స్పెషల్ ఆఫీసర్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, ఫారెస్ట్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గోదాముల నిర్మాణాన్ని వేగవంతం చేయండి : కలెక్టర్




కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

సహకార శాఖ ఆధ్వర్యం లో తలపెట్టిన యాభై వేల మెట్రిక్ టన్నుల గోదాముల నిర్మాణానికి అవసరమైన అన్ని చర్యలు తక్షణమే చేపట్టాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఆదేశించారు. గురువారం కలెక్టర్ అధ్యక్షతన ఐదో జిల్లా సహకార అభివృద్ధి మండలి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ధాన్యం సేకరణ లో తెలంగాణ రాష్ట్రం లో మూడో స్థానంలో ఉందన్నారు. పెరుగుతున్న ధాన్యం సేకరణ కు అనుగుణంగా గోదాముల నిర్మాణానికి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. జగిత్యాల రూరల్ మండలం జాబితాపూరు వద్ద సహకార శాఖ ఆధ్వర్యంలో గోదాముల నిర్మాణాని కి ఇప్పటికే భూమి కేటాయింపు చేశామన్నారు. మిగతా పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా సహకార అధికారి ని కలెక్టర్ ఆదేశించారు.

అదే విధంగా సహకార సంఘాల ఆధ్వర్యం లో సోలార్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసే దిశ గా కార్యాచరణ ను వెంటనే చేపట్టాలని కలెక్టర్ జిల్లా కలెక్టర్ జిల్లా సహకార అధికారి ని ఆదేశించారు. కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత ,జిల్లా సహకార అధికారి సిహెచ్. మనోజ్ కుమార్ , జిల్లా వ్యవసాయ అధికారి వి. భాస్కర్, కరీంనగర్ కేంద్ర సహకార బ్యాంకు ముఖ్య కార్య నిర్వాణాధికారి సత్యనారాయణ రావు, నాబార్డ్ డి డి ఏం, రెడ్కో అధికారి లక్ష్మి కాంత రావు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అధికారి నవీన్ కుమార్, లక్ష్మి నారాయణ, జిల్లా మత్స్య శాఖ అధికారి సురేష్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి..

### వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు.. డాక్టర్ కడియం కావ్య




సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు క్షేత్ర స్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని వరంగల్ పార్లమెంట్ సభ్య రాలు, జిల్లా 'దిశ' కమిటీ కో-చైర్‌పర్సన్ డాక్టర్ కడియం కావ్య అధికారులను ఆదేశించారు. వరంగల్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ పర్యవేక్షణ కమిటీ సమావేశంలో ఆమె పాల్గొని పలు శాఖల పని తీరును సమీక్షించారు. ఈ సమావేశంలో తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యుడు బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్లు జి. సంధ్యారాణి, వై.వి. గణేష్‌తో పాటు వివిధ శాఖల అధికారు లు పాల్గొన్నారు.వ్యవసాయ రంగంపై ప్రత్యేకంగా మాట్లాడిన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, రైతులకు అవసరమైన యూరియా, ఎరువులు, విత్తనాల లభ్యతపై నిరంతర పర్యవేక్షణ అవసరమన్నారు.

ఖరీఫ్, రబీ సీజన్లకు ముందు కేవలం పది రోజుల ప్రచార కార్యక్రమాలు సరిపోవని, కనీసం రెండు నెలల పాటు రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తేనే ఫలితాలు వస్తాయని సూచించారు.రైతు కిసాన్ మేళాల్లో గుర్తించిన సమస్య లను అధికారుల స్థాయిలో పరిష్కరించాలని, రైతులతో నేరుగా సమావేశాలు నిర్వహించి పంటల నిర్వహణ, ఎరువుల వినియోగం, పురుగుమందుల నియంత్రిత వాడకంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని సూచించారు. ముఖ్యంగా హానికరమైన కలుపు మందుల వినియోగంపై నియంత్రణ అవసరమని పేర్కొన్నారు.

సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం మాత్రమే కాకుండా, ఆ ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్, బ్రాండింగ్, ప్రచారం కల్పించాలని అధికారులకు సూచించారు. రైతులు సేంద్రీయ సాగు వైపు ఆకర్షితులవ్వాలంటే మార్కెట్ హామీ ఉండాల్సిందేనన్నారు.

అంతర పంటల సాగు (ఇంటర్ క్రాపింగ్) రైతులకు నష్టనివారణతో పాటు ఆదాయం పెంచే మార్గమని పేర్కొన్న ఎంపీ, కనీసం 60 నుంచి 70 శాతం రైతులు అంతర పంటల సాగు వైపు మళ్లేలా వ్యవసాయ శాఖ చర్యలు తీసుకోవాలని సూచించారు. నేల ఆరోగ్య పరిరక్షణ, సాయిల్ హెల్త్ కార్డుల విస్తరణ, భూసార పరీక్షలను అన్ని మండలాలకు విస్తరించాలని అధికారులను ఆదేశించారు. దిశా సమావేశాల అసలు ఉద్దేశ్యం గ్రౌండ్ రియాలిటీని ప్రజాప్రతినిధులకు తెలియజేయడమేనని పేర్కొన్నారు, ప్రతి మూడు నెలలకు జరిగే ఈ సమీక్షా సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాల అమలుపై తదుపరి సమావేశానికి స్పష్టమైన పురోగతి నివేదిక ఇవ్వాలని సూచించారు. గత సమావేశ నిర్ణయాల్లో కేవలం 20 శాతం మాత్రమే పురోగతి కనిపించిం దని అసంతృప్తి వ్యక్తం చేశారు.



2లో

## హాస్య రస గుళికలు..

## జంధ్యాల రచనలు

జూన్ 19.. హాస్యబ్రహ్మ జంధ్యాల వర్ధంతి

# హాస్య రస గుళికలు.. జంధ్యాల రచనలు

## జూన్ 19.. హాస్యబ్రహ్మ జంధ్యాల వర్ధంతి



జంధ్యాల వీర వెంకట దుర్గా శివ సుబ్రహ్మణ్య శాస్త్రి. ఈ పేరు తెలుగు ప్రజలకు దాదాపు తెలియదనే చెప్పాలి. కనీసం ఆ పేరు గల వ్యక్తి ఉన్నారని గాని, ఆయన సుపరిచితు లేనని, బహుముఖ ప్రజ్ఞాశాలి అని, అత్యంత ప్రజాదరణ పొందిన విజయ వంతమైన సినిమాలకు కథలు, ఆకట్టుకునే సంభాషణలు సమకూర్చారని, చిరకాలం గుర్తుండి పోయే చిత్రాలకు దర్శకత్వం వహించారని సినిమాలతో పరిచయం, సంబంధం ఉన్నా చాలా మందికి తెలియదు. ఆయనే ..హాస్యబ్రహ్మ గా పేరు పొంది, ఇంటి పేరుతో ప్రఖ్యాతి గాంచిన వెండితెర హాస్య బ్రహ్మ జంధ్యాల. జంధ్యాల సుబ్రహ్మణ్యశాస్త్రి (జనవరి 14, 1951 – జూన్ 19, 2001 ) తెలుగు సినిమా రచయిత, దర్శకులు. జంధ్యాల అని ఇంటిపేరుతోటే సుప్రసిద్ధుడైన ఆయన అసలుపేరు జంధ్యాల వీర వెంకట దుర్గా శివ సుబ్రహ్మణ్య శాస్త్రి. ప్రత్యేకించి హాస్యకథా చిత్రాలు తీయటంలో ఆయనది అందె వేసిన చెయ్యి. జంధ్యాల చెప్పిన ప్రసిద్ధ వాక్యం – నవ్వడం ఒక భోగం, నవ్వించడం ఒక యోగం, నవ్వక పోవడం ఒక రోగం. అనేది నానుడి.

1974లో జంధ్యాల సినిమా రంగ ప్రవేశం చేసారు. శంకరాభరణం, సాగర సంగమం, అడవి రాముడు, వేటగాడు వంటి అనేక విజయ వంతమైన సినిమాలకు మాటలు రాశారు. ముద్ద మందారం సినిమాతో దర్శకుడిగా మారి, శ్రీవారికి ప్రేమలేఖ వంటి చిరస్మరణీయ చిత్రాన్ని సృజించారు. 1976 లో దేవుడు చేసిన బొమ్మలు చిత్రం ద్వారా మాటల రచయితగా తన సినిమా జీవితం మొదలు పెట్టారు. ఐదేళ్ళలో సుమారు 85 సినిమాలకు రచయితగా పనిచేయగా అందులో 80 శాతం సినిమాలు ఘనవిజయం సాధించడంతో మంచి రచయితగా పేరు తెచ్చుకున్నారు. తరువాత దర్శకుడిగా మారి, అనేక హాస్య చిత్రాలను రూపొందించారు. ఆరోగ్య కరమైన హాస్యానికి జంధ్యాల పేరు గాంచాడు. హాస్యబ్రహ్మ అని పేరు పొందారు.

జంధ్యాల కేవలం హాస్యమే కాకుండా అన్ని రకాల ఎమోషన్స్ రచించేవారు. అజరామర 'శంకరాభరణం' చిత్రంతో పాటు 'సప్తపది' జంధ్యాల రచనకు తార్కాణాలుగా నిలిచాయి. సినిమా పరిశ్రమలో జంధ్యాల, కె.రాఘవేంద్రరావుల కాంబినేషన్ కు విశేష ప్రత్యేకత ఉంది. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'అడవి రాముడు', 'వేటగాడు', 'డ్రైవర్ రాముడు', 'జగదేక వీరుడు అతిలోక సుందరి' వంటి చిత్రాలను జన రంజకంగా రూపొందించడంలో జంధ్యాల పాత్ర కీలకంగా నిలిచింది. అలాగే కె.విశ్వనాథ్, జంధ్యాల కాంబినేషన్ కూడా సూపర్‌హిట్ చిత్రాలకు పెట్టింది పేరు. ఈ కాంబినేషన్‌లో 'శంకరాభరణం', 'సాగర సంగమం' వంటి చిత్రాలొచ్చాయి. దర్శకుడుగా ఆయన మొదటి సినిమా ముద్ద మందారం ఈరోజుకి అంత ఆదరణ పొందుతోంది అంటే ఆయన దర్శకత్వ ప్రతిభే.

కామెడీ చిత్రాలకు ఎక్కువగా పనిచేసిన జంధ్యాల వేగవంతమైన రచయితగా పేరు తెచ్చు కున్నారు. పది రోజుల్లో సినిమాకు మాటలు రాసేవారు. ఆయన కళాత్మక చిత్రాలకు ఎంత హృద్యంగా రాశారో, హాస్య భరిత చిత్రాలకు అంత చిలిపిగా రాశారు. 1983లో, "ఆనంద భైరవి" చిత్రానికి ఉత్తమ ప్రాంతీయ చిత్రం దర్శకుడు జాతీయ అవార్డు, 1983లో, "ఆనంద భైరవి" చిత్రానికి ఉత్తమ దర్శకుడు నంది అవార్డు, 1987లో, "పడమటి సంధ్యారాగం" చిత్రానికి ఉత్తమ కథారచయిత అవార్డు, 1992లో, "ఆపద్బాంధవుడు" చిత్రానికి ఉత్తమ మాటల రచయిత అవార్డు లభించాయి. జంధ్యాల తన సినిమాల ద్వారా అనేక మంది నటులను... బ్రహ్మానందం, నరేష్, ప్రదీప్, సుత్తి వీరభద్రరావు, సుత్తి వేలు తదితర నటీనటులను జంధ్యాల సినీ రంగానికి పరిచయం చేశారు. ఇంటి పేరు తోటే ప్రసిద్ధుడైన జంధ్యాలను మీ అసలు పేరు ఏమిటి అని అడిగితే ఆయన ఇలా అనేవాడు: "నేను రామానాయుడి సినిమాకు పనిచేసేటపుడు నాపేరు జంధ్యాల రామానాయుడు, విశ్వనాథ్ గారి సినిమాకు పనిచేసే టపుడు నా పేరు జంధ్యాల విశ్వనాథ్"... అలా అనేవారు తప్ప, తన అసలుపేరు ఎక్కడా చెప్పు కోలేదు. జంధ్యాల 2001 జూన్ 19 న హైదరాబాదులో గుండె పోటుతో మరణించారు. ఆయనకు ఇద్దరు కూతుర్లు.... పేర్లు సాహితి, సంపద.

రామ కిష్టయ్య సంగన భట్ల, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్, 9440595494

# ప్లాస్టిక్ రహిత మార్కెట్లే లక్ష్యంగా ముందుకు సాగాలి..

## జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి




సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్య రక్షణకు ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా తగ్గించి, మార్కెట్లను ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దేందుకు సమష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్, జీడబ్ల్యూఎంసీ ప్రత్యేక అధికారి చాహత్ బాజ్‌పాయి అన్నారు. ప్లాస్టిక్ నిషేధంపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు జీడబ్ల్యూఎంసీ ఆధ్వర్యంలో హన్మకొండ ఎక్సయిజ్ కాలనీ రైతు బజార్ లో ఏర్పాటు చేసిన జూట్, క్లాత్ మరియు బయోడిగ్రేడబుల్ బ్యాగుల ప్రత్యేక స్టాల్‌ను గురువారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ, ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం పెరగడంతో పాటు ప్రజల ఆరోగ్యంపై కూడా తీవ్ర ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. అందువల్ల ప్లాస్టిక్‌కు ప్రత్యా మ్నాయంగా జూట్ బ్యాగులు, క్లాత్ బ్యాగులు, బయోడిగ్రే డబుల్ బ్యాగుల వినియోగాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని సూచించారు. మార్కెట్ ప్రాంతాల్లో వ్యాపారు లు, వినియోగదారులు ప్లాస్టిక్ సంచుల వినియోగాన్ని పూర్తిగా మానుకుని పర్యావరణ హిత ఉత్పత్తులను వినియోగించాల ని కోరారు. ఇకపై మార్కెట్లను దశలవారీగా ప్లాస్టిక్ రహిత మార్కెట్లుగా అభివృద్ధి చేయ నున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక స్టాల్ ద్వారా ప్రజలకు అందు బాటు ధరల్లో ప్రత్యామ్నాయ బ్యాగులు లభిస్తాయని, వాటిని వినియోగించడంతో పాటు కుటుంబ సభ్యులు, స్నేహితు లు, పొరుగువారిలో కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

# మత్తు పదార్థాల నియంత్రణలో కంట్రోల్ టీం పనితీరు బేష్..

## వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

పోలీస్ కమిషనరేట్ పరిధిలో గంజాయి వినియోగం, రవాణా, సాగు, నిల్వ, సరఫరా మరియు అక్రమ విక్రయాలను సమర్థవం తంగా అరికట్టడంతో పాటు యువతను మాదకద్ర వ్యాలు మరియు ఇతర చెడు వ్యసనా ల బారిన పడకుండా రక్షించేం దుకు డ్రగ్స్ కంట్రోల్ టీం పనితీరు అభినందనీయమని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. 15-07-2024న "డ్రగ్స్ కంట్రోల్ టీమ్" అనే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని. ఈ బృందం నిరంతర నిఘా, సమాచార సేకరణ, ప్రత్యేక దాడుల ద్వారా గంజాయి సంబంధిత నేరాల్లో పాల్గొనే వ్యక్తులను గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసు కోవడంలో లా అండ్ ఆర్డర్ పోలీసులకు సహకరి స్తోంది. అదేవిధంగా మాదక ద్రవ్యాల దుష్పరిణా మాలు, వాటికి సంబంధించిన చట్టపరమైన శిక్షలపై విద్యార్థులు మరియు ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తోంది. గంజాయి సాగు, రవాణా, నిల్వ, సరఫరా లేదా అక్రమ విక్రయాలకు సంబంధించిన విశ్వసనీయ సమాచారాన్ని 8712685299, 8712584473 ఫోన్ నంబర్ల ద్వారా పోలీసు లకు అందించి ప్రజలు సహకరించాలని వరంగల్ పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు. సమాచారదాతల వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచ బడతాయి. యువతను మాదకద్రవ్యాల బారిన పడకుండా కాపాడుతూ, మత్తు పదార్థాల రహిత సమాజ నిర్మాణమే డ్రగ్స్ కంట్రోల్ టీమ్ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోంది. డ్రగ్స్ కంట్రోల్ టీమ్ సాధించిన ఫలితాలు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాదకద్రవ్యాల రవాణా, విక్రయాలు మరియు వినియోగాన్ని అరికట్టేందుకు డ్రగ్స్ కంట్రోల్ టీమ్ 15-07- 2024 నుండి 16-06-2026 వరకు చేపట్టిన చర్యల్లో గణనీయమైన ఫలితాలు సాధించింది అని సిపి తెలిపారు.

# శ్రీ సిరిగాద నర్సయ్య స్మారక సాహిత్య పురస్కారానికి ఎంపికైన వైరాగ్యం ప్రభాకర్..

(ప్రత్యక్ష సాక్షి, కరీంనగర్ టౌన్)

కరీంనగర్ కు చెందిన కవి రచయిత విమర్శకులు, శతాధిక గ్రంథ ప్రచురణ కర్త, భవానీ సాహిత్య వేదిక కరీంనగర్ అధ్యక్షులు వైరాగ్యం ప్రభాకర్ సాహిత్య రంగంలో చేస్తున్న విశేష కృషిని గుర్తిస్తూ శ్రీ సిరిగాద నర్సయ్య స్మారక సాహిత్య పురస్కారానికి ఎంపిక చేసినట్లు సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కామారెడ్డికి చెందిన ప్రముఖ కవి, రచయిత శ్రీ సిరిగాద శంకర్ నెలకొల్పిన ఈ పురస్కారాన్ని ఈ నెల 24, బుధవారం రోజున సాయంత్రం 6 గంటలకు శ్రీ త్యాగరాయ గానసభ కళా సుబ్బారావు కళా వేదికపై జరుగనున్న సాహితీ కిరణం 17 వ వార్షికోత్సవ వేడుకల సభలో ముఖ్య అతిథి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డా.కె.వి.రమణ చేతులమీదుగా అందించనున్నామని తెలిపారు. స్వయంగా 14 పుస్తకాలు రచించి, సంపాదకత్వంలో 80 పుస్తకాలతో పాటు శతాధిక గ్రంథ కర్తగా ఎంతో మంది కవులను రచయితలను ప్రోత్సహించిన సాహితీ వేత్తగా నిరంతర సాహితీ సేవ చేస్తున్నందుకు గాను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. నేటి నిజం సంపాదకులు బైస దేవదాసు సభాధ్యక్షులుగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా శ్రీ త్యాగరాయ గానసభ అధ్యక్షులు శ్రీ కళా వి.ఎస్.జనార్దనమూర్తి, ఆత్మీయ అతిథిగా ప్రముఖ సాహితీవేత్త డా.వై.రామకృష్ణారావు, ప్రత్యేక అతిథిగా వంశీ ఇంటర్నేషనల్



వ్యవస్థాపక అధ్యక్షులు శిరోమణి డా.వంశీ రామరాజు, సభా ప్రారంభకులుగా సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, కార్యక్రమ నిర్వాహకులుగా సాహితీ కిరణం సలహాదారు పెద్దూరి వెంకట దాసు హాజరవుతారని, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఉ ంటాయని తెలిపారు.

# అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అక్షరాభ్యాసం..

కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం గ్రామం కోస్నపల్లె అంగన్వాడి కేంద్రంలో సర్పంచ్ జేల్లా అఖిల.అనిల్ కుమార్ చిన్నారులకు గురువారం రోజు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలలో పోషక విలువల తో కూడిన పౌష్టికాహారం అందించడం జరుగుతుంది అంగన్వాడీ కేంద్రాలలో ఆహ్లాదకరంగా ఆటపాటలతో చక్కని విద్యను అందించే అంగన్వాడీ కేంద్రాలలో 2.5 నుండి 5 సం లోపు పిల్లలకు చేర్పించాలని కోరారు. చిన్నారులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలని చిన్నారులకు అంగన్వాడి కేంద్రం అమ్మబడి లాంటిదని అర్హులైన చిన్నారులను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో



సర్పంచ్ జేల్లా అఖిల. అనిల్ కుమార్. పంచాయతీ. సెక్రెటరీ స్రవంతి .అంగన్వాడి టీచర్ , రాజేశ్వరి. ఆయా భారతి. ఏఎన్ఎం లక్ష్మి. తల్లులు, పిల్లలు, గ్రామ. గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రమజీవి మండల రాములుకు నివాళులు అర్పించిన గంట రవికుమార్..




ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ నగరంలో గల రంగశాయిపేట వాస్తవ్యులు, అభ్యుదయ సేవ సమితి వ్యవస్థాపకులు మండల పరుశ రాములు మరియు కాకతీయ సేవా సమితి వ్యవస్థాపకులు మండల నరసింహ రాములు గార్ల తండ్రి గారైన మండల రాములు ( రామ్ రెడ్డి ) గారు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని ఈ రోజు రంగశాయిపేటలోని వారి నివాసానికి బీజేపీ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ చేరుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వరంగల్ జిల్లా కార్యదర్శి మిట్టపల్లి కపిల్ కుమార్, జిల్లా నాయకులు మదాసు రాజు, శ్రీరామోజు మోహనాచారి, కర్నె రవీందర్, షేర్ల అనిల్ కుమార్, దూడ పరమేశ్వర్ మండల మొగిలి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కార్మికులకు 26వేల కనీస వేతనం పర్మనెంట్ చేయాలని జూన్ 22న జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా.. పిలుపునిచ్చిన సిఐటియు నేత ఉప్పలయ్య

సాయి.. ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 65 వేల మున్సిపల్ కార్మికులకు 26 వేల కనీస వేతనం అమలు చేయాలని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరికీ పర్మనెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు జూన్ 18న శాయంపేట 31 డివిజన్లో మున్సిపల్ కార్మికులతో సమావేశం నిర్వహించి టి ఉప్పలయ్య సిఐటియు హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా టి ఉప్పలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతుందని ఉప్పలయ్య విమర్శించారు.

మున్సిపల్ కార్మికులు పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలు వస్తున్న చాలీచాలని వేతనాలతో పస్తులు ఉంటూ అర్థాకలితో తమ జీవితాలను గడుపుతూ జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఈ రాష్ట్రంలో ఎవరు చేయని ఎవరు కష్టపడి విధంగా మునిసిపల్ కార్మికులు కోడి కూయక ముందే లేచి ఆదరా బాదరగా తమ కుటుంబాలను వదిలేసి తెల్లవారుజాము ఐదు గంటలకే విధులు ప్రారంభించి మలమూత్రాలు ఎత్తిపోస్తూ ఈ నగరాలని పట్టణాలను శుభ్రం చేస్తూ పణంగా పెట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడు తున్న మున్సిపల్ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచకుండా నిర్లక్ష్యం చేస్తూ గాలికి వదిలేస్తున్నారు అని ఉప్పలయ్య అన్నారు.

అదేవిధంగా పంజాబ్, హర్యానా, రాజస్థాన్, ఒరిస్సా రాష్ట్రాలలో కాంట్రాక్టు, ఔట్సో ర్సింగ్ కార్మికులను ఆ రాష్ట్ర ప్రభుత్వాలు పెర్మనెంట్ చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం



ఎన్నికలకు ముందు తమ మేనిఫెస్టోలో మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేస్తా మని, కనీస వేతనాలు 26 అమలు చేస్తామని వాగ్దానం చేసి ఓట్లు వేయించుకొని, గెద్దనెక్కిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర సంవత్సరాలు గడుస్తున్న ప్పటికీ, కనీస వేతనాలు , పర్మినెంట్ ఊసే లేకుండా వ్యవహరిస్తున్నారని ఉప్పల య్య తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఆఫీసులు కార్పొరేషన్ ల ముందు రిలే నిరాహార దీక్షలు నిర్వహిస్తూ, జూన్ 22న 33 జిల్లా కలెక్టర్ ఆఫీసుల ముందు రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహిం చడం జరుగుతుందని, జూన్ 29 30 తేదీలలో రాష్ట్ర వ్యాప్తంగా ఎమ్మెల్యేలు మంత్రుల ఇళ్ల ముందు ధర్నాలు చేయాలని సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చిం దని ఉప్పలయ్య ఆవేదనతో అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనట్లయితే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తూ, పోరాడవలసి వస్తుందని అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని ఉప్పలయ్య అన్నారు.

# తాడిచర్ల ఏఎమ్ఆర్ కోల్ బ్లాక్‌లో ఘనంగా వనమహోత్సవం పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఏఎమ్మార్

మల్హర్, ప్రత్యక్ష సాక్షి

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'వనమహోత్సవం – 2026' కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన తాడిచెర్ల లోని ఏఎమ్ఆర్ కోల్ బ్లాక్ 1 ప్రాజెక్ట్ ప్రాంగణంలో గురువారం విస్తృత స్థాయిలో మొక్కలు నాటారు. రాష్ట్రవ్యాప్తంగా భారీ స్థాయిలో మొక్కలు నాటే ఈ కార్యక్రమం జూన్ 18న అధికారికంగా ప్రారంభం కావడంతో, సంస్థ ప్రాంగణంలో వనమహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ లక్ష్మణ్ టిజిజెన్‌కో ఏఈఈ వెంకటేశ్వరరావు, ఏఎమ్మార్ ప్రాజెక్టు హెడ్, వైస్ ప్రెసిడెంట్ ఏ. ప్రభాకర్ రెడ్డి పాల్గొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు. పర్యావరణ పరిరక్షణ, స్థిరమైన గనుల నిర్వహణ మరియు హరిత భవిష్యత్తు నిర్మాణానికి ఏఎమ్ఆర్ సంస్థ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ కె.ఎస్.ఎన్. మూర్తిమైన్, మేనేజర్



జి. శ్రీనివాస్, స్సేఫ్టీ ఆఫీసర్ కె. సురేష్ బాబు, ఎస్టేట్ ఆఫీసర్ రామచంద్ర మూర్తి, పర్యావరణ అధికారి రామ్ కుమార్, డిజీఎం సర్వే ఎం. సర్వోత్తమ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ కె. కిషన్ హెచ్ ఆర్ డీజీఎం ఐఆర్ జి. రమేష్ బాబు, ఏఎమ్మార్ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు ఉత్సాహంగా పాల్గొని పెద్ద ఎత్తున మొక్కలు నాటారు.

# పరగడుపునే బెల్లం నీళ్లను తాగితే ఇన్ని ఉపయోగాలు ఉన్నాయా..?



బెల్లాన్ని సహజసిద్ధమైన పద్ధతిలో తయారు చేస్తారన్న విషయం అందరికీ తెలిసిందే. అందుకనే తీపి తినాలనుకునే వారు చక్కెరకు బదులుగా బెల్లం తింటే మంచిదని వైద్య నిపుణులు కూడా చెబుతుంటారు. అయితే రోజూ బెల్లం తినడం కష్టం అనుకునే వారు బెల్లాన్ని నీటిలో కలిపి కూడా తాగవచ్చు. ఈ విధంగా బెల్లం నీళ్లను తాగడం వల్ల కూడా మనకు ఎంతో మేలు జరుగుతుందని అంటున్నారు. చిన్న బెల్లం ముక్కను రాత్రి పూట ఒక గ్లాస్ నీటిలో నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం పరగడుపునే ఆ నీళ్లను సేవించాలి. దంతాలను తోముకున్న తరువాతే ఈ నీళ్లను తాగాలి. ఉదయం బెల్లం నీళ్లను సేవిస్తే శరీరానికి శక్తి లభిస్తుంది. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. నీరసం, అలసట ఉండవు.


రోగాల నుంచి రక్షణ..: బెల్లం నీళ్లను తాగడం వల్ల జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. జీర్ణాశయంలో ఎంజైమ్ ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో తిన్న ఆహారం సులభంగా జీర్ణమవుతుంది. జీర్ణక్రియ మెరుగు పడుతుంది. మలబద్ధకం తగ్గుతుంది. బెల్లం నీళ్లను తాగడం వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది. లివర్‌లోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. లివర్‌లోని కొవ్వు కరుగుతుంది. ఫ్యాటీ లివర్ ఉన్నవారు బెల్లం నీళ్లను తాగుతుంటే ఫలితం ఉంటుంది. బెల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌తో పోరాటం చేస్తాయి. కణాలు దెబ్బ తినకుండా చూస్తాయి. దీంతో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. బెల్లంలో అనేక యాంటీ ఆక్సిడెంట్లతోపాటు మినరల్స్ కూడా ఉంటాయి. ఇవి రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తాయి. దీంతో రోగాల నుంచి రక్షణ లభిస్తుంది.

రక్తహీనతకు ఔషధం..: బెల్లంలో ఉండే ఐరన్, ఫోలేట్ మహిళలకు ఎంతో మేలు చేస్తాయి. వారిలో నెలసరి సమయంలో వచ్చే నొప్పులను తగ్గిస్తాయి. తీవ్ర రక్త స్రావం జరగకుండా చూస్తాయి. అలాగే ఈ నీళ్లను తాగడం వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. బెల్లంలో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారికి ఈ నీళ్లు ఎంతో మేలు చేస్తాయి. అలాగే బెల్లం నీళ్లను తాగితే శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బెల్లం నీళ్లను తాగడం వల్ల లభించే మినరల్స్ చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మం కాంతివంతంగా మారి మెరిసేలా చేస్తాయి.

రాత్రి కూడా తాగవచ్చు..: బెల్లం నీళ్లను ఉదయం తాగడం వీలు కాదు అనుకునే వారు రాత్రి పూట భోజనం చేసిన తరువాత లేదా నిద్రకు ముందు తాగవచ్చు. అయితే బెల్లం శరీరంలో వేడిని పెంచుతుంది. కనుక బెల్లం నీళ్లను చల్లగా తాగితే మేలు. ఈ నీళ్లను తాగితే కొందరికి పడకపోవచ్చు.

విరేచనాలు అయ్యే అవకాశాలు ఉంటాయి. అలాంటి వారు ఈ నీళ్లను తాగకపోవడమే మంచిది. నాణ్యమైన బెల్లంతో తయారు చేసిన నీళ్లనే తాగాలి. బెల్లం క్వాలిటీగా లేకపోయినా కూడా అనారోగ్య సమస్యలు వస్తాయి. శారీరక శ్రమ లేదా వ్యాయామం చేసేవారు పని ముగిసిన తరువాత బెల్లం నీళ్లను తాగితే శరీరానికి శక్తి లభిస్తుంది. మళ్లీ ఉత్సాహంగా మారుతారు. ఇలా బెల్లం నీళ్లను సేవించడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# గుండె ఇలా పదిలం



గుండె ఆరోగ్యం కోసం రాత్రికి రాత్రే జీవితాన్ని పూర్తిగా మార్చుకోవాల్సిన అవసరం లేదు. చిన్నచిన్న, స్థిరమైన మార్పులు.. మీ హృదయాన్ని రక్షించడంలో సహాయపడతాయి. అందుకోసం కింది చిట్కాలను పాటిస్తే సరి.. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి. ప్రతిరోజూ కనీసం 30 నిమిషాల నడక.. గుండె ఆరోగ్యాన్ని రెట్టింపు చేస్తుంది. నాలుకకు నచ్చేలా కాదు.. మనసుకు నచ్చేలా తినండి. జంక్‌ఫుడ్‌కు దూరంగా ఉంటూ.. కూరగాయలు, తృణధాన్యాలు, ఆరోగ్యకరమైన కొవ్వులకు ఆహారంలో చోటివ్వండి. నిద్రకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వండి. ప్రతిరోజూ రాత్రిపూట 7 నుంచి 9 గంటల నాణ్యమైన నిద్ర ఉండేలా చూసుకోండి. ధూమపానం, మద్యపానం అలవాటు ఉంటే.. వెంటనే మానేయండి. ఇంట్లో ఎవరైనా ధూమపానం చేస్తుంటే.. వారికి దూరంగా ఉండాలి.

ఒత్తిడి, భావోద్వేగాలను నియంత్రణలో ఉంచుకోవడానికి యోగా, ధ్యానం లాంటివి ప్రయత్నించండి.

# ఈ బెర్రీలను ఎప్పుడైనా తిన్నారా..?

**వీటితో కలిగే లాభాలు తెలిస్తే షాకవుతారు..!**




బెర్రీలు.. ఈ పండ్ల పేరు చెప్పగానే మనకు స్ట్రాబెర్రీలు, క్రాన్ బెర్రీలు, బ్లూబెర్రీల వంటి పండ్లు గుర్తుకు వస్తాయి. కానీ బెర్రీల్లో ఇంకా అనేక వెరైటీలు ఉన్నాయి. వాటిల్లో రొవాన్ బెర్రీలు కూడా ఒకటి. ఇవి చూసేందుకు చిన్నపాటి చెర్రీ పండ్ల మాదిరిగా ఉంటాయి. ఇవి మనకు ఎక్కువగా సూపర్ మార్కెట్లలోనే లభిస్తాయి. రొవాన్ బెర్రీలను డ్రై ఫ్రూట్స్ రూపంలోనూ విక్రయిస్తారు. అయితే రొవాన్ బెర్రీలలో పారాసోర్బిక్ యాసిడ్ ఉంటుంది. కనుక ఈ పండ్లను నేరుగా తినకూడదు. కాస్త ఉడకబెట్టి లేదా డ్రై ఫ్రూట్స్ రూపంలో తినాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ పండ్లను నేరుగా తింటే పొట్టలో అసౌకర్యం ఏర్పడుతుందని అంటున్నారు. ఇక రొవాన్ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలు ఉంటాయని వారు అంటున్నారు.

డయాబెటిస్ ఉన్నవారికి వరం..: రొవాన్ బెర్రీలలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను బలంగా మారుస్తుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తుంది. దీంతో శరీరం వ్యాధులను సమర్థవంతంగా ఎదుర్కొంటుంది. అలాగే ఇన్‌ఫెక్షన్లు తగ్గుతాయి. రొవాన్ బెర్రీలలో పాలిఫినాల్స్, ఫ్లేవనాయిడ్స్, కెరోటినాయిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గేలా చేస్తాయి. దీంతో క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా అడ్డుకోవచ్చు. రొవాన్ బెర్రీలలో సార్బిటాల్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఆల్కహాల్‌కు చెందిన ఒక సమ్మేళనం. ఇది షుగర్ లెవల్స్ తగ్గేలా చేస్తుంది. మధుమేహం ఉన్నవారు రొవాన్ బెర్రీలను తింటుంటే షుగర్ లెవల్స్‌ను తగ్గించుకోవచ్చు. ఈ బెర్రీలు తియ్యగా ఉన్నప్పటికీ వీటిల్లో ఉండే సార్బిటాల్ కారణంగా వీటిని తింటే షుగర్ లెవల్స్ పెరగవు. పైగా షుగర్ లెవల్స్ తగ్గేలా చేస్తాయి. కనుక డయాబెటిస్ ఉన్నవారికి ఈ పండ్లను వరంగా చెప్పవచ్చు.

మలబద్ధకానికి ఔషధం..: రొవాన్ బెర్రీలు సహజసిద్ధమైన లాక్సేటివ్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే మలబద్ధకం తగ్గుతుంది. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. రొవాన్ బెర్రీలలో ఫినోలీక్స్, టెర్పినాయిడ్స్ అనే బయో యాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలను కలిగి ఉంటాయి. దీని వల్ల ఆర్థరైటిస్ నొప్పులు, వాపుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్ల నొప్పులు ఉన్నవారు ఈ పండ్లను తింటుంటే ఎంతో ఉపశమనం లభిస్తుంది. రొవాన్ బెర్రీలలో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ పండ్లను తింటే మన శరీరంలో చేరే బ్యాక్టీరియా, వైరస్, ఫంగస్‌లు నిర్మూలించబడతాయి. ముఖ్యంగా ఇ.కోలి వంటి బ్యాక్టీరియా నాశనం అవుతుంది. దీంతో అనేక వ్యాధుల రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి..: రొవాన్ బెర్రీలలో కెరోటినాయిడ్స్ అధికంగా ఉంటాయి. లుటీన్ అధికంగా ఉంటుంది. దీని వల్ల కంటి ఆరోగ్యం మెరుగు పడుతుంది. కంటి చూపు పెరుగుతుంది. వయస్సు మీద పడడం వల్ల కళ్లలో వచ్చే శుక్లాలు రాకుండా అడ్డుకోవచ్చు. రొవాన్ బెర్రీలలో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. దీంతో చర్మంపై ఉండే ముడతలు, మచ్చలు, వృద్ధాప్య ఛాయలు తగ్గుతాయి. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. రొవాన్ బెర్రీలను ఆహారంలో భాగం చేసుకుంటే వాపులు తగ్గుతాయి. దీంతో గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. ముక్కు దిబ్బడ తగ్గుతుంది. ఇలా రొవాన్ బెర్రీలను తరచూ తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# సంతాన సఫలతకు వడదెబ్బ



మాతృత్వ మాధుర్యాన్ని కోరుకునే స్త్రీలకు హీట్‌వేవ్ (వడగాలి) ఉపద్రవంలా మారింది. వీపరీతమైన ఎండ మహిళల పునరుత్పత్తి ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని, వేడి వాతావరణం, వడగాలుల కారణంగా మానసికంగా, శారీరకంగా స్త్రీలలో ఒత్తిడి పెరుగుతున్నట్టు వైద్యులు చెబుతున్నారు.


అధిక ఉష్ణోగ్రతలకు ఎక్కువసేపు గురికావడం వల్ల కార్టిసాల్ వంటి ఒత్తిడిని పెంచే హార్మోన్ల ఉత్పత్తి పెరగడం, స్త్రీలలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టిరాన్ వంటి హార్మోన్లపై ప్రభావం చూపుతున్నట్టు పేర్కొంటున్నారు. ఈ హార్మోన్ల అసమతుల్యత కారణంగా రుతుక్రమ సమస్యలు ఉత్పన్నమవుతున్నట్టు చెప్పారు. దీని ప్రభావం అండాల విడుదల (ఓవులేషన్)పై పడుతున్నదని.. ఈ రెండు అంశాలు గర్భధారణకు సవాలుగా మారుతున్నట్టు వెల్లడించారు. వేసవిలో జరిగే ఈ మార్పులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉంటే ఇంబాలెన్సెస్ (అసమానతల)ను గుర్తించవచ్చని వైద్యులు అంటున్నారు.

వేసవిలో శరీరం నుంచి చెమట ద్వారా ఎక్కువ ఫ్లూయిడ్స్‌ను కోల్పోతారు. కాబట్టి, ఎప్పటికప్పుడు శరీరానికి అవసరమైన ద్రవ పదార్థాలను తగిన మొత్తంలో తీసుకోవాలని సూచిస్తున్నారు. వీర్యం అండాన్ని చేరడానికి సహాయపడే గర్భాశయ శ్లేష్మం హైడ్రేషన్‌పైనే ఎక్కువగా ఆధారపడి ఉంటుంది. శ్లేష్మం తక్కువగా ఉన్నా.. లేదా మందంగా ఉన్నా.. అది వీర్యం కదలికకు ఆటంకం కలిగిస్తుందని తెలిపారు. గర్భధారణ కోరుకునే మహిళలు వడగాలుల సమయంలో ప్రతీరోజు 8 నుంచి 10 గ్లాసుల నీరు తప్పనిసరిగా తాగడం ద్వారా సంతాన సామర్థ్యం పెరుగుతుందని వైద్యులు సూచిస్తున్నారు.

నిద్ర, పౌష్టికాహారం పునరుత్పత్తికి దోహదపడే హార్మోన్లను నియంత్రించే ప్రక్రియలో నిద్ర కీలక పాత్ర వహిస్తుంది. అయితే, వేసవిలో స్త్రీలకు తగినంత నిద్రపట్టడం కష్టంగా మారుతుంది. నిద్రలేమి కారణంగా మెలటోనిన్ అనే హార్మోన్ స్థాయి తగ్గి అది అండాల విడుదలపై ప్రభావితం చూపుతుందని వైద్యులు తెలిపారు. అందుకే నిద్రపోయేటప్పుడు యూవీ కిరణాలు, సూర్యకాంతి, వేడిని నిరోధించే బ్లాక్ అవుట్ కర్టెన్లు, కాటన్ బెడ్‌షీట్లతోపాటు గది చల్లగా ఉండేలా చూసుకోవాలి. సంతానోత్పత్తికి కంటినిండా నిద్ర కీలకమని సూచిస్తున్నారు. వేసవిలో ప్రయాణాలు కూడా కొన్నిసార్లు రుతుచక్రాన్ని దెబ్బతీస్తాయని.. ప్రయాణాలతో కలిగే ఒత్తిడి కూడా అండాల విడుదలపై ప్రభావం చూపుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. వడగాలుల సమయంలో వేడి కారణంగా ఆకలి తగ్గుతుంది. దీంతో కొన్నిసార్లు తక్కువ పోషక పదార్థాలు ఉన్న ఆహారాన్ని తీసుకుంటారు. సంతానోత్పత్తి పౌష్టికాహారంపై ఆధారపడి ఉంటుంది కాబట్టి, స్త్రీలు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సూచిస్తున్నారు.

ఈ జాగ్రత్తలు తప్పనిసరి: ఫోలిక్ యాసిడ్, ఐరన్, జింక్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి ముఖ్యమైన పోషకాలు ఆరోగ్యకరమైన అండాల అభివృద్ధికి దోహదపడతాయి. అందువల్ల, ఆయా కాలాల్లో లభించే పండ్లు, ఆకుకూరలు, తృణధాన్యాలు, లీన్ ప్రొటీన్లు ఉండే ఆహార పదార్థాలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. హైడ్రేటింగ్ సమస్యలను తప్పించుకోవడానికి కొబ్బరినీళ్లు క్రమం తప్పకుండా తాగాలి. వేసవిలో ఎండవేడి మానసిక ఆరోగ్యంపై సైతం ప్రభావితం చూపుతుంది.గర్భందాల్చడానికి ప్రయత్నిస్తున్న స్త్రీలు అప్పటికే భావోద్వేగ ఒత్తిడికి లోనవుతారు. అదనంగా వేసవి కారణంగా ఈ ఒత్తిడి మరింత పెరుగుతుంది. ఇలాంటప్పుడు సోషల్ మీడియాకు దూరంగా ఉండటం, మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యం ఇవ్వాలని వైద్యులు చెబుతున్నారు. ఎండలో బయటికి వెళ్లినప్పుడు సన్‌స్క్రీన్ లోషన్లు తప్పనిసరిగా వాడాలని, హైడ్రేటెట్‌గా ఉండాలని సూచించారు.

## ఈ చిట్కాలను పాటిస్తే మీ పెదవులు సహజసిద్ధంగా పింక్ రంగులోకి మారి అందంగా కనిపిస్తాయి..!



చర్మం, శిరోజాల తరువాత చాలా మంది అందంగా కనిపించాలని కోరుకునే అవయవాల్లో పెదవులు మూడో స్థానంలో ఉంటాయని చెప్పవచ్చు. మహిళలు ఎక్కువగా పెదవుల అందానికి ప్రాధాన్యతను ఇస్తుంటారు. పెదవులు అందవిహీనంగా కనిపిస్తే ఎవరికీ మనశ్శాంతిగా ఉండదు. పెదవులు పొడిబారడం లేదా నల్లగా మారడం, కాంతిని కోల్పోవడం వంటివి జరుగుతుంటాయి. ఇందుకు అనేక కారణాలుఉంటాయి. అయితే పెదవుల అందానికి ఖరీదైన బ్యూటీ పార్లర్ చికిత్సలు అవసరం లేదు. మన ఇంట్లోఉండే పదార్థాలతోనేఅత్యంత సహజసిద్ధంగా పెదవులను అందంగా మార్చుకోవచ్చు. అందుకు ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. పెదవులను అందంగా మార్చడంలో చక్కెర, తేనె ఎంతగానో ఉపయోగపడతాయి. రెండింటినీ కలిపి పేస్ట్‌లా చేసి పెదవులపై మసాజ్ చేసినట్లు రాయాలి. దీంతో మృత చర్మ కణాలు పోతాయి. పెదవులు కాంతివంతంగా మారి అందంగా కనిపిస్తాయి. ఈ చిట్కాను వారంలో 2 సార్లు పాటించాలి.

తేనె..: పెదవులను అందంగా మార్చడంలో కొబ్బరినూనె కూడా పనిచేస్తుంది. ఈ నూనెను చాలా మంది శిరోజాల సంరక్షణకు ఉపయోగిస్తుంటారు. కానీ కొబ్బరినూనెను రాయడం వల్ల పెదవులు కూడా అందంగా మారి రక్షించబడతాయి. రాత్రి పూట నిద్రకు ముందు కొద్దిగా కొబ్బరినూనెను పెదవులకు మసాజ్ చేసినట్లు రాయాలి. ఉదయం కడిగేయాలి. ఇలా చేస్తుంటే పెదవులు మృదువుగా మారుతాయి. సహజసిద్ధమైన నిగారింపును పొందుతాయి. పెదవులు పొడిబారడం తగ్గుతుంది. తేనె పెదవులకు తేమను అందిస్తుంది. తేనెను కొద్దిగా తీసుకుని పెదవులకు రాసి 20 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. రోజూ ఇలా చేస్తుంటే పెదవులు అందంగా మారుతాయి. పెదవులపై ఉండే నలుపు దనం పోతుంది. మృత చర్మ కణాలుతొలగిపోయిపెదవులు కాంతివంతంగా కనిపిస్తాయి.

బీట్ రూట్ జ్యూస్..: పెదవులపై బీట్‌రూట్ జ్యూస్‌ను అప్లై చేయడం వల్ల కూడా ఫలితం ఉంటుంది. కొద్దిగా బీట్ రూట్ జ్యూస్‌లో ముల్లంగి రసం కలిపి పెదవులపై రాసి 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. రోజూ ఇలా చేస్తుంటే మీ పెదవులపై ఉండే నలుపుదనం తగ్గిపోతుంది. మీ పెదవులు సహజసిద్ధంగా పింక్ రంగులోకి మారుతాయి. కలబంద గుజ్జును కొద్దిగా తీసుకుని పెదవులపై రాసి 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. కలబందలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు పెదవుల వాపులను తగ్గించి ఇన్‌ఫెక్షన్లను దూరం చేస్తాయి. దీంతో పెదవులు సహజసిద్ధమైన నిగారింపును పొందుతాయి. రాత్రి పూట పెదవులపై కాస్త నెయ్యిని రాసి ఉదయం కడిగేస్తున్నా కూడా ఫలితం ఉంటుంది. అయితే నెయ్యిని ఉపయోగించే ముందు కాస్త వేడి చేస్తే మంచిది.

పాలు, గులాబీల మిశ్రమం..: రాత్రంతా గులాబీ పువ్వుల రెక్కలను పాలలో వేసి నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం ఆ మిశ్రమాన్ని మెత్తని పేస్ట్‌లా చేయాలి. దాన్ని పెదవులపై రాయాలి. 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా రోజూ చేస్తుంటే పెదవులు పింక్ రంగులోకి సహజసిద్ధంగా మారిపోతాయి. రాత్రి పూట నిద్రకు ముందు పెదవులపై బాదంనూనెను రాస్తున్నా ప్రయోజనం ఉంటుంది. పెదవులు సురక్షితంగా ఉంటాయి.

ఈ విధంగా పలు చిట్కాలను పాటించడం వల్ల పెదవులపై ఉండే మృత చర్మ కణాలను తొలగించడంతోపాటు పెదవులను సహజసిద్ధంగా అందంగా మారేలా చేయవచ్చు. పెదవులపై ఉండే నలుపుదనం పోయి పింక్ రంగులోకి మారుతాయి. అయితే పెదవులు ఆరోగ్యంగా ఉండాలంటే అన్ని పోషకాలు ఉండే ఆహారాలను తీసుకోవడంతోపాటు రోజూ తగిన మోతాదులో నీళ్లను కూడా తాగుతుండాలి. దీంతో పెదవులు సురక్షితంగా ఉంటాయి.

# పాదాలు పదిలం



శరీరంలో అన్ని భాగాలపై దాడి చేసే వ్యాధి డయాబెటిస్. ఈ వ్యాధి కారణంగా రక్తంలో ఉండే అధిక చక్కెర స్థాయిలు కండ్లు, కిడ్నీలు, గుండె ఆరోగ్యాన్ని కూడా ప్రభావితం చేస్తాయి. అయితే, ఈ అవయవాలు మాత్రమే కాదు మధుమేహ వ్యాధిగ్రస్తుల పాదాలకు కూడా ముప్పు పొంచి ఉంటుంది. మధుమేహ వ్యాధిగ్రస్తుల్లో పాదాల సమస్యలు చాలానే ఉంటాయి. దీన్నే డయాబెటిక్ ఫుట్ అంటారు. ఈ సమస్యకు నిర్ణీత సమయంలో చికిత్స తీసుకోకపోతే పాదాల్లో పుండ్లు (అల్సర్లు) ఏర్పడతాయి. కాబట్టి, పొరపాటున కూడా డయాబెటిక్ ఫుట్ లక్షణాలను ఏమాత్రం నిర్లక్ష్యం చేయకూడదు.

నిజానికి మధుమేహ: వ్యాధిగ్రస్తుల్లో అధిక చక్కెర స్థాయిలు కాలక్రమంలో నాడులను ధ్వంసం చేస్తాయి. దీన్ని డయాబెటిక్ న్యూరోపతి అని పిలుస్తారు. ఈ పరిస్థితిలో పాదాలకు తగినంతగా రక్త ప్రసారం జరగదు. దీంతో పాదాల్లో నొప్పి, గాయాలను గుర్తించడం కష్టమైపోతుంది. కొన్నిసార్లు ఈ గాయాలు తీవ్రమైన ఇన్ఫెక్షన్లకు దారితీస్తాయి. అవి తగ్గడానికి చాలా సమయం పడుతుంది కూడా!

లక్షణాలు: పాదాలు, వేళ్ల దగ్గర తిమ్మిర్లు, మొద్దుబారినట్టు ఉండటం. కాళ్లలో మంట లేదంటే తీవ్రమైన నొప్పి. తొందరగా నయం కాని పుండ్లు, బొబ్బలు. ఎక్కడో ఓ చోట గాయం. పాదాల చుట్టూతా ఎర్రగా కందిపోవడం, వాపు. పాదాల్లో పగుళ్లు, పొడి చర్మం, రక్తస్రావం. చర్మంపై గాఢమైన నల్లటి మచ్చలు. గాయం నుంచి దుర్వాసన, రసి కారడం. పాదాల్లో ఏదైనా అవకరం.

నివారణ ఎలా?: పాదాలను శుభ్రంగా, పొడిగా ఉంచుకోవాలి. గోళ్లు కత్తిరించుకుని, శుభ్రంగా ఉంచుకోవాలి. పాదాలపై పులిపిర్లు, గాయాలు, మంటగా ఉండటం లాంటివాటిని గమనిస్తూ ఉండాలి. పాదాలను గోరువెచ్చటి నీటితో కడుక్కోవాలి. వేళ్ల మధ్య భాగాన్ని పొడిగా ఉంచుకోవాలి. పాదాలకు అసౌకర్యంగా ఉండని తగిన షూస్‌నే ధరించాలి. ధూమపానం చేయొద్దు. ఉట్టి కాళ్లతో నడవకూడదు. వీటికి అదనంగా రక్తంలో చక్కెర స్థాయులను అదుపులో ఉంచుకోవాలి. చక్కెర స్థాయులను క్రమం తప్పకుండా పరీక్షించుకుంటూ ఉండాలి. వైద్యుడి సలహాలను అనుసరించాలి.

# విద్యా దానం మహా దానం.. పేద పిల్లల విద్యకు సహాయం చేయండి : డాక్టర్ అనితా రెడ్డి





సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

అనురాగ్ సొసైటీ మరియు రన్ ఆర్గనైజేషన్ సంయుక్త ఆధ్వ ర్యంలో కాకతీయ విశ్వవిద్యా లయం పాలకమండలి సభ్యులు డాక్టర్ అనితా రెడ్డి అధ్యక్షతన హన్మకొండలోని మల్లికాంబ మనోవికాస కేంద్రంలోని బధిరులైన పిల్లలకు,బాల సదనం బాలికల ఆశ్రమం,స్వధార్ ఆశ్రమంల లోని విద్యార్థులకు మరియు ప్రభుత్వ పాఠశాలలో చదువు చున్న అనాథ మరియు సెమి ఆర్ఫన్ పిల్లలకు, వీధి బాలల పిల్లలకు నోట్ బుక్స్, స్టేషనరీ, ఉచితంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడు తూ పేదరికము ఎప్పుడు విద్య కు ఆటంకము కారాదని భావించి పేద పిల్లలకు విద్యకు సహకరించాలని ఈ కార్యక్రమం నిర్వహించామని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు గత 30 సంవత్సరాలుగా ఎంతో మంది పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు అందించడమే కాక ఫీజులు సైతం కడుతున్నామని విద్యతోనే అభివృద్ధి సాధ్యం అని అన్నారు, విద్యా దానం మహా దానం అని ప్రతి ఒక్కరూ పేద పిల్లలకు తోచిన మేర సహాయము చేయాలని అన్నారు, పిల్లలకు విద్య తోపాటు మంచి నడవడిక అవసరం అని, ప్రణాళిక బద్ధంగా క్రమశిక్షణతో లక్ష సాధన చేసి విజయం సాధించా లని,విద్యని కష్టంగా కాక ఇష్టంగా చదవాలని, విద్య విజ్ఞజణాన్నే కాక ఆర్థికంగా మెరుగుపరచి ఉన్నత శిఖరాలు చేరుస్తుందని పిల్లలకు చదువు విలువ తెలియ చేసారు, బడి వయస్సు పిల్లలు ప్రతి ఒక్కరూ చదువుకోవాలని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి, రన్ ఆర్గనైజేషన్ ప్రతినిధులు శార్వాణి, ప్రియాంకా, కళ్యాణ్, శైలజ, కళ్యాణి,శారద, టీచర్స్, విద్యార్థులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ కేసులు ఎత్తివేస్తామని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ మాట నిలబెట్టుకోవాలి : బిఆర్ఎస్ నేత జోరిక రమేష్



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో

తెలంగాణ ఉద్యమ కేసులో కోర్టుకు హాజరైన ఉద్యమ నాయకులు జోరిక రమేష్ తదితరులుసిసి నెంబర్ 3814/2022. తెలంగాణ ఉ ద్యమం సమయంలో 2014 జూన్ 1వ తేదీ నాడు హనుమ కొండ లో ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనలో సుబేదారి పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేశారు.. ఇట్టి కేసులో భాగంగా, గురువారం హనుమకొండ జిల్లా 3వ ఎం ఎం కోర్టులో ట్రయల్ రన్ కు తెలంగాణ ఉద్యమ నేతలు, గ్రేటర్ వరంగల్ మాజీ కార్పోరేటర్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత ఎ1 జోరిక రమేష్, ఎ2 బోడ డిన్న ఎ3 చాగంటి రమేష్ లు జడ్జి ముందు హాజరు అయ్యారు.. తదుపరి కేసు విచారణ నిమిత్తం 15 జులై 2026 కి, జడ్జి వాయిదా వేశారు,ఉద్యమ కారుల పక్షాన లీగల్ సెల్ న్యాయవాదులు, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు తాళ్ళపల్లి జనార్దన్ గౌడ్, గుర్రా ల వినోద్, చందు, తదితరులు వకాల్తా పుచ్చుకున్నారు,ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర నేత జోరిక రమేష్ మాట్లా డుతూ గత కేసీఆర్ ప్రభుత్వం లో ఉద్యమకారులపైన 99 శాతానికి పైగా కేసులు ఎత్తివే శారని అన్నారు.. కొన్ని కేసులు మాత్రం సాంకేతిక కారణాలతో పెండింగ్ లో ఉన్నాయని, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యమ కేసులు ఎత్తి వేస్తా అని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఉద్యకారులను నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి, పెండింగ్ కేసులు ఎత్తి వేయాలని జోరిక రమేష్ డిమాండ్ చేశారు.

# ఏఐసీసీ ఇంచార్జ్, టీపీసీసీ అధ్యక్షుల పర్యటనను విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే నాయిని

## ఎస్ఐఆర్ అవగాహన సదస్సుకు బీఎల్ఏలు తప్పనిసరిగా హాజరుకావాలి..






సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

ఈ నెల 22వ తేదీన హనుమ కొండలో నిర్వహించనున్న ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ఓటర్ల జాబితా సవరణ అవగాహన సదస్సును విజయవంతం చేయాలని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పార్టీ నాయ కులు,బూత్ స్థాయి ప్రతినిధు లకు పిలుపునిచ్చారు. ఈ సదస్సుకు ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు ఏఐసీసీ, టీపీసీసీకి చెందిన పలువురు ముఖ్య నాయకులు హాజరు కానున్నట్లు ఎమ్మెల్యే తెలి పారు.గురువారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ అత్యంత కీలకమైం దని, ఈ ప్రక్రియలో నిర్లక్ష్యం వహిస్తే ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో బూత్ లెవెల్ ఏజెంట్లు (బీఎల్ఏలు) కీలక బాధ్యతలు నిర్వహించాల్సి ఉంటుందని ఎమ్మెల్యే పేర్కొ న్నారు. ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు కావడం, అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చూడడం,అక్రమాలు చోటు చేసుకోకుండా పర్యవేక్షించడం వంటి అంశాల్లో బీఎల్ఏల పాత్ర ఎంతో ముఖ్యమని చెప్పారు. ఈ నెల 22న జరగ నున్న అవగాహన సదస్సుకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని అన్ని బూత్‌లకు చెందిన బీఎల్ఏలు తప్పని సరిగా హాజరుకావాలని ఆయన సూచించారు. సదస్సు లో ఓట్ల సవరణ ప్రక్రియకు సంబంధించిన విధివిధానాలు, ఎన్నికల సంఘం మార్గదర్శ కాలు, బీఎల్ఏల బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పించను న్నట్లు తెలిపారు. ఏఐసీసీ, టీపీసీసీ నాయకుల పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపు నిచ్చారు.

# "పన్నెండు ఏళ్ల అంకితభావం, నవభారత నిర్మాణ సంకల్పం.. సుస్థిర పాలనకు నిదర్శనం ప్రధాని మోదీ నాయకత్వం..

## కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) రాష్ట్ర కార్యదర్శి భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా



(ప్రత్యక్ష సాక్షి పోలవరం)

భారతదేశ చరిత్రలోనే ఒక నేత వరుసగా 12 సంవత్సరాల ప్రధానమంత్రిగా కొనసాగడం ఇదే ప్రథమం కావడం విశేషమని ,ఈ అరుదైన మైలురాయిని అధిగమించిన సందర్భంగా "ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశ రాజకీయ ప్రస్థానంలో సరికొత్త చరిత్ర సృష్టించారని, దేశ ప్రధానిగా 12 ఏళ్ల సుదీర్ఘ పాలనను విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) భారత ప్రధాని నరేంద్ర మోడీ కు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. సమర్థవంతమైన నాయకత్వంపై దేశ ప్రజలకు ఉన్న అచంచలమైన నమ్మకానికి, విశ్వాసానికి ఈ 12 ఏళ్ల సుదీర్ఘ పాలన ఒక నిదర్శనం" అని కారం సీతారామన్నదొర (ఢిల్లీ బాబు) కొనియాడారు. గడిచిన ఈ 12 ఏళ్ల కాలంలో ప్రధాని మోదీ దూరదృష్టితో కూడిన నాయకత్వంలో భారతదేశం ఆర్థిక, సామాజిక దృష్టితో పాటు దేశ అభివృద్ధి, సుపరిపాలన, సంక్షేమ రంగాల్లో ముందంజలో నిలిపిందని కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వ విజయాలను ప్రజల్లో తీసుకెళ్లి వివరిస్తున్నామని ఆయన అన్నారు. "సబ్కా సాథ్ సబ్కా వికాస్ సబ్కా విశ్వాస్ అనే లక్ష్యంతో మోదీ ప్రభుత్వం దేశంలోని ప్రతి వర్గం ప్రజల సంక్షేమం కోసం పనిచేస్తోందన్నారు. పేదలు, రైతులు, మహిళలు, యువత సాధికారత కోసం అనేక పథకాలను అమలు చేసి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి బాటలు వేసిందని తెలిపారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం విశేష సహకారం అందించిందని, జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు, విద్యాసంస్థలు, మౌలిక సదుపాయాల కల్పనకు లక్షల కోట్ల రూపాయల నిధులు కేటాయించిందని వివరించారు. కేంద్ర సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా అమలవుతున్నాయని పేర్కొన్నారు. డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్ వంటి కార్యక్రమాల ద్వారా దేశం ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కీలక శక్తిగా ఎదుగుతోందని చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన, జల్ జీవన్ మిషన్, ఆయుష్మాన్ భారత్, పీఎం కిసాన్ వంటి పథకాల ద్వారా కోట్లాది కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని అయన తెలిపారు. మోదీ ప్రభుత్వ 12 ఏళ్ల పాలనలో సాధించిన విజయాలను ప్రజలకు చేరవేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, సమావేశాలు, మేధావుల సమ్మేళనాలు నిర్వహిస్తున్నామని వెలడించారు. కేంద్ర ప్రభుత్వ పనితీరు పై ప్రజలో విశ్వాసం పెరుగుతుందని ఈ ప్రజా అభిమానంతో 2028 మరోసారి బిజెపి అధికారంలోకి వస్తుందని కారం సీతారామన్న దొర (ఢిల్లీ బాబు) ఆశాభావం వ్యక్తం చేశారు.

# మిత్ర పరపతి సంఘం కార్యాలయ నూతన భవన ప్రారంభోత్సవం



ప్రత్యక్ష సాక్షి రంగశాయిపేట

వరంగల్ నగరంలో గల రంగశాయిపేటలోనీ మిత్ర పరపతి సంఘం కార్యాలయం పై నూతనంగా నిర్మించిన భవన గృహప్రవేశమును ఘనంగా ఈరోజు ప్రారంభించారు అనంతరం అధ్యక్షుడు చిగిరి కుమారస్వామి మాట్లాడుతూ, నూతన సంఘ భవనంలో ప్రతి నెలలో జరిగే కార్యక్రమాలు సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉ ండాలని భవనాన్ని ఏర్పాటు చేశామని వారు తెలిపారు ఈ గృహప్రవేశ పూజా కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు చిగిరి కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి ఎలుగు సాంబేశం, స్థలదాత మరియు శాశ్వత సభ్యులు రావుల బాలరాజు, పోశాల మల్లికార్జున్, బొలిశెట్టి కమలాకర్, ఆకుతోట రాజకుమార్, బక్కి వీర సాయి ప్రసాద్ ఉపాధ్యక్షులు శేంకెశి వెంకటేశ్వర్లు, బక్కి శ్రీధర్, సహాయ కార్యదర్శులు బక్కి నాగేంద్ర, దామర కొండ నిరంజన్, కోశాధికారులు రావుల నవీన్ మరియు నంద రమేష్, ఆర్గనైజర్లు మచ్చ కుమార్, కంచ మల్లయ్య కార్యవర్గ సభ్యుడు జక్కం దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత పుస్తకాల పంపిణీ చేసిన సర్పంచ్ జంగిడి శ్రీనివాస్




మల్హర్, ప్రత్యక్ష సాక్షి

మల్హర్ మండలంలోని ఎడ్లపల్లి గ్రామంలో స్థానిక ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు మరియు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. గ్రామ సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు ఈ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మాట్లాడుతూ.. విద్యార్థుల విద్యాభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న సర్పంచ్ కు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉ పాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వృద్ధులను విస్మరిస్తే శిక్షార్హులే..

## సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్



కుమారస్వామి ప్రత్యక్ష సాక్షి స్టాఫ్ రిపోర్టర్ జగిత్యాల

వృద్ధ తల్లిదండ్రులను విస్మరించే వారు శిక్షార్హులేనని, ఆ వృద్ధులకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ఆసరాగా ఉందని సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ అన్నారు. ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ అధ్యక్షులు పబ్బా శివానందం ఆధ్వర్యంలో 15వ ప్రపంచ వృద్ధుల వేధింపుల నిరోధక అవగాహన దినోత్సవంను అసోసియేషన్ కార్యాలయంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 24 మంది సీనియర్ సిటిజెన్లను టాస్కా రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ చేతుల మీదుగా అసోసియేషన్ మెమంటోలు, చట్టం పిలుపు పుస్తకాలను అందించి పట్టు శాలువాలతో సన్మానించారు. అనంతరం హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో జిల్లాలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్,జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, కోరుట్ల ఆర్డీవో జీవాకర్ రెడ్డి, మెట్ పల్లి ఆర్డీ వో నర్సింహా రావులు వృద్ధుల కేసుల పరిష్కారం లో తమ అసోసియేషన్ సహకారం తో రాష్ట్రములో నెంబర్ వన్ గా నిలిచారన్నారు.

తల్లి దండ్రులైన వృద్ధులను నిరా ధరణ కు, వేధింపులకు గురించేస్తే వారి కొడుకులు, కూతుర్లు, వారసులకు 6 మాసాల జైలు శిక్ష తో పాటు జరిమానా ఆర్డీవో విధిస్తారని, మాయ మాటల్తో, మోసం తో ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకొని పోషించక పోతే తిరిగి అట్టి ఆస్తులను తల్లి దండ్రుల పే రిట మార్చే అధికారం తో పాటు ప్రభుత్వ ఉ ద్యోగులయి న వారు తమ తల్లి దండ్రుల ను నిరాధరణకు గురి చేస్తే వారి వేతనం లో నుంచి ప్రతి నెల 15 శాతం లేదా, రూ. 10 వేలు కట్ చేయించి వారి తల్లి దండ్రుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయించే అధికారం కలెక్టర్ కు ఉందని చట్టాల్లోని అంశాలను వివరించారు.ప్రభుత్వ ఉద్యోగుల తల్లి దండ్రుల పోషణ చట్టాన్ని అమలులోకి తెచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్లకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణారెడ్డి,సీనియర్ సిటిజెన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి,జిల్లా కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాతం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, ఎం ఎం. డి. యాకూబ్,కోశాధికారి వెల్ముల ప్రకాష్ రావు, కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందం,వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం, ఉపాధ్యక్షులు ఎం. డి. సైఫోద్దీన్, గుంటుక సాంబ మూర్తి,కోశాధికారి ఏన్. లక్ష్మి నారాయణ, ఏ. వెంకటేశ్వర్ రావు, అశోక్, ప్రకాష్,కోరుట్ల, కథలాపూర్, మేడి పల్లి మండలాల సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా వీరనారి ఝాన్సీలక్ష్మీబాయి 168వ వర్ధంతి






పల్లె సమ్మయ్య ప్రత్యక్ష సాక్షి మందమర్రి

మందమర్రి ప్రథమస్వాతంత్ర్య సమరయోధురాలు వీరనారి ఝాన్సీలక్ష్మీబాయి168వ వర్ధంతిని రిటైర్డ్ ఆర్మీ జవాన్ ప్రస్తుత సింగరేణి ఎస్ అండ్ పిసి ఉద్యోగి రాజేష్ పివ్ హల్,రాణి పివ్ హల్ దంపతుల ఆధ్వర్యంలో గురువారం ఝాన్సీ లక్ష్మీబాయి వర్ధంతిని నిర్వహించారు. మందమర్రి పట్టణంలోని సింగరేణి పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఝాన్సీ లక్ష్మీబాయి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జె. పురుషోత్తం మాట్లాడుతూ.. ఝాన్సీ లక్ష్మీబాయి1828 వారణాసిలో మణికర్ణికా తంబేగా జన్మించారు.ఆమె భారత స్వాతంత్ర సంగ్రామ పోరాటంలో ముఖ్యమైన నాయకురాలని,చిన్ననం నుంచి గుర్రపు స్వారీ కత్తి యుద్ధం నేర్చుకుని1857 బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన భారత తిరుగుబాటులో ఆమె కీలక పాత్ర పోషించి ఆమె ధైర్యానికి దేశభక్తికి ప్రతికగా నిలిచారు.ఝాన్సీరాణి చిన్నతనం నుండి దేశ స్వాతంత్రం కోసం పోరాడి 1858 జూన్ లో వీరమరణం పొందారు.భారత దేశ చరిత్రలో ఒక వీరవనితగా స్వాతంత్ర సమరయోధురాలిగా గౌరవించబడిందని ఆమె ధైర్యం దృఢ సంకల్పం నేటికీ అనేక మందికి ప్రేరణ నిస్తాయని,విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి దేశభక్తిని పెంపొందించుకోవడంతో పాటు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవలసిన అవసరం ఉందన్నారు. రాజేష్ పివ్ హల్ మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి భావాన్ని పెంపొందించే లక్ష్యంతో పాఠశాలలో స్వతంత్ర సమరయోధులు, మహనీయుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి, మరియమ్మ,వాణి,దేవి జయశ్రీ,కల్పలత, రవీందర్,ప్రసాదరావు ఉ పాధ్యాయులు, విద్యార్థులు,పాల్గొన్నారు.

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com